ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ :03-10.2025 సమయం :19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు న్యూఢిల్లీ నుండి 62 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన యువతే ధ్యేయంగా పలు కార్యక్రమాలను ఆవిష్కరించనున్నారు.

2. ప్రస్తుతం 24 వేల కోట్ల రూపాయలుగా ఉన్న దేశ రక్షణ ఎగుమతులు 2029 నాటికి 50 వేల కోట్ల రూపాయలకు చేరుకుంటాయని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

3. పాకిస్థాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ లో ఘోరమైన మానవ హక్కుల ఉల్లంఘనకు పాకిస్తానే బాధ్యత వహించాలని మన దేశం స్పష్టం చేసింది.

4. నార్వేలోని ఫోర్డ్‌లో జరిగిన 2025 ప్రపంచ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో 48 కిలోల విభాగంలో భారత వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను రజత పతకాన్ని గెలుచుకున్నారు.

**PM-YOUTH PROJECTS**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు న్యూఢిల్లీ నుండి 62 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన, యువతే ధ్యేయంగా పలు కార్యక్రమాలను ఆవిష్కరించనున్నారు. యువత నైపుణ్యాభివృద్ధికి చారిత్రాత్మక కార్యక్రమంగా, దేశ వ్యాప్తంగా వెయ్యి ప్రభుత్వ ఐటీఐల ఉన్నతీకరణ కోసం ప్రధానమంత్రి పీఎం-సేతును ప్రారంభిస్తారు. ఐదు లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రెండేళ్లపాటు వెయ్యి రూపాయల నెలవారీ భత్యం అందించే బీహార్‌లో

పునరుద్ధరించబడిన ముఖ్యమంత్రి నిశ్చయ స్వయం సహాయత బత్తా యోజనను కూడా మోదీ ప్రారంభిస్తారు. పరిశ్రమ ఆధారిత కోర్సుల ను, వృత్తి విద్యను ప్రోత్సహించడానికి బీహార్‌లో జన్ నాయక్ కర్పూరి ఠాకూర్ నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారు. బీహార్‌లోని నాలుగు విశ్వవిద్యాలయాలలో కొత్త విద్యా , పరిశోధన సౌకర్యాలకు ఆయన శంకుస్థాపన చేస్తారు. బిహ్తాలో NIT పాట్నా కొత్త క్యాంపస్‌ను కూడా ఆయన జాతికి అంకితం చేస్తారు. 34 రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలలో నవోదయ విద్యాలయాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన వెయ్యి రెండు వందల వృత్తి నైపుణ్య ప్రయోగశాలల కు నరేంద్రమోదీ ప్రారంభో త్సవం చేస్తారు . కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ఐటీఐ టాపర్లకు కూడా ప్రధానమంత్రి ఆర్థిక సహాయం అందిస్తారు.

**NSD**

**RAJNATH SINGH:**

ప్రస్తుతం 24 వేల కోట్ల రూపాయలుగా ఉన్న దేశ రక్షణ ఎగుమతులు 2029 నాటికి 50 వేల కోట్ల రూపాయలకు చేరుకుంటాయని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. గత దశాబ్ద కాలంలోనే దేశ రక్షణ ఎగుమతులు 6 వందల కోట్ల రూపాయలకు దాటాయని, ప్రపంచంలోనే రక్షణ ఉత్పత్తులకు భారత్ కేంద్రంగా ఆవిర్భవించే రోజు ఎంతో దూరంలో లేదని విశ్వాసం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో ఈరోజు జైన్ వర్గ అంతర్జాతీయ వాణిజ్య సంస్థ మూడు రోజుల సదస్సు - 'జీటో కనెక్ట్' ను రాజ్ నాథ్ సింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ... స్వావలంబన సాధించే లక్ష్యంతో ఆత్మ నిర్భర్ భారత్ దిశగా దేశ రక్షణ రంగం ముందుకు వెళ్తోందని చెప్పారు. రక్షణ వ్యవస్థల్లో దేశీయ తయారీ విడి భాగాలను వినియోగించడంలో మేకిన్ ఇండియా కార్యక్రమం దోహదపడిందని అన్నారు. తేలికపాటి పోరాట విమానం తేజాస్ ఎయిర్ క్రాఫ్ట్ లో 64 శాతం భాగాలు దేశీయంగా తయారుచేసినవే అని చెప్పారు. అంతకుముందు కిషన్ రెడ్డి మాట్లాడుతూ...

2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో జైన్ వర్గ ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**NSD**

**MANDAVIYA-INDIAN DIASPORA**

కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఈరోజు మలేషియాలోని భారతీయ కార్మి క ప్రవాస సభ్యులతో సంభాషించారు. భారత్ సాధిస్తున్న అభివృద్ధి ప్రయాణాన్ని బలోపేతం చేయడంలో సభ్యుల సహకారం ఎంతో ప్రాధాన్యం కలిగి ఉందని ఆయన చెప్పారు. విక్షిత్ భారత్ @2047 దార్శనికతను సాకారం చేసుకోవడంలో విదేశాలలో ఉన్న భారతీయ సమాజం కీలక పాత్ర పోషిస్తున్నారని కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ తెలిపింది. భారతీయ ప్రవాసులు విభిన్న రంగాలలో రాణించడంతో పాటు దేశ సాంస్కృతిక మూలాలను కాపాడుకుం టున్నారని, మలేషియా పురోగతికి గణనీయంగా దోహదపడుతున్నారని డాక్టర్ మాండవియా ప్రసంశించారు.

**NSD**

**SPECIAL CAMPAIGN- REDDY**

కేంద్ర బొగ్గు, గనుల మంత్రి జి. కిషన్ రెడ్డి దేశ వ్యాప్త 5వ విడత ఈ-వ్యర్థాల రీసైక్లింగ్ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రచారం ఈ నెల 31 వరకు కొనసాగుతుంది. ఈ-వ్యర్థాల సేకరణ కార్యక్రమం ద్వారా ఎంతో కాలంగా పేరుకుపోయిన పనికిరాని కంప్యూటర్లు , ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, LED డిస్ప్లేలు, మొబైల్ ఫోన్లు, తదితర వాడుకలో లేని ఎలక్ట్రానిక్ పరికరాలను క్రమపద్ధతిలో పారవేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు గనుల మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**MEA-BRIEFING (EARLY)**

పాకిస్థాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ లో ఘోరమైన మానవ హక్కుల ఉల్లంఘనకు పాకిస్తానే

బాధ్యత వహించాలని మన దేశం స్పష్టం చేసింది. కొత్త ఢిల్లీలో ఈరోజు విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ మీడియాతో మాట్లాడుతూ... పోక్ లో అనేక ప్రాంతాల్లో అల్లర్లు జరగడం పట్ల వివరణ ఇచ్చారు. పాకిస్తాన్ సైనిక దళాలు అమాయక ప్రజల పట్ల ఘోర నేరాలకు పాల్పడడం పట్ల కూడా ఆయన వివరించారు.

**బైట్ ... రణధీర్ జైశ్వాల్**

కాగా, బంగ్లాదేశ్ లో ఇటీవల జరిగిన అల్లర్ల NA భారత్ తో సహా విదేశీ శక్తుల ప్రమేయం ఉందని ఆ దేశ హోం శాఖ సలహాదారు జహంగీర్ ఆలం చౌదరీ చేసిన ఆరోపణలను కూడా రణధీర్ జైశ్వాల్ నిర్ద్వందంగా ఖండించారు.

**NSD**

**GUJ-ASHWINI VIASHNAW**

రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, జపాన్ మౌలిక సదుపాయాలు, రవాణా, పర్యాటక శాఖ మంత్రి హెచ్.ఇ. హిరోమాసా నకానో లు ఈరోజు సూరత్ హై-స్పీడ్ రైల్ నిర్మాణ స్థలాన్ని సందర్శించారు. తమ పర్యటన సందర్భంగా ఇరువురు ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ ప్రాజెక్టులోని ముఖ్యమైన అంశాలను సమీక్షించారు. వీటిలో అధునాతన ట్రాక్ స్లాబ్ లేయింగ్ కార్, ట్రాక్ స్లాబ్ సర్దుబాటు సౌకర్యం ఉన్నాయి , ఇవి రెండూ హై-స్పీడ్ మౌలిక సదుపాయాలలో కీలకమైన భాగాలు. కాగా, ఈ ప్రాజెక్టులో పురోగతి పట్ల ఇరువురు సంతృప్తి వ్యక్తం చేశారు. మన దేశ మొదటి బుల్లెట్ రైలు కారిడార్‌ను సాకారం చేయడంలో భారత్, జపాన్ మధ్య బలమైన భాగస్వామ్యం ఉంది.

**NSD**

**IAF-SINDOOR:**

వేగం, ఖచ్చితత్వంలో లక్ష్యాలను సాధించిన పోరాటంగా ఆపరేషన్ సిందూర్ నిలుస్తుందని భారత సైన్యం పాక్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టింద ని భారత వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు 93వ వైమానిక దళ వార్షికోత్సవ

వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఆపరేష్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ దాడులు జరిపిందని, నాలుగు నుండి 5 పాకిస్తాన్ ఫైటర్ జెట్లను ధ్వంసం చేసిందని అమర్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

**బైట్ ... అమర్ ప్రీత్ సింగ్**

భవిష్యత్తులో పాకిస్థాన్ మళ్లీ దుస్సాహసానికి పాల్పడితే బుద్ధి చెప్పడానికి సంసిద్ధంగా ఉన్నామని అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు.

**NSD**

## MANN KI BAAT 11 YEARS

ఆకాశవాణి ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమో ది ప్రతి నెలా ప్రసంగించే మన్ కీ బాత్ కార్యక్రమం ఈరోజు తో 11వ సంవత్సరా లు పూర్తి చేసుకుంది . 2014 అక్టోబర్ 3 వ తేదీ న 'మన్ కీ బాత్ ' మొదటి ఎపిసోడ్ ను ప్రసా రం చేశారు. కాగా ఇటీవల, మన్ కీ బాత్ కార్యక్రమం 126 సంచికలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మన్ కీ బాత్ కేవలం రేడియో కార్యక్రమం గా మాత్రమే కాకుండా, దేశ సాంస్కృతిక, సామాజిక పరివర్తనకు చిహ్నం గా నిలిచింది. ఇది ప్రభుత్వం ప్రజల మధ్య వారధిగా నిలుస్తూ.. సామాజిక మార్పును ప్రేరేపిస్తోందని మా ప్రతినిధి తెలియజేస్తున్నారు.

**NSD**

**SPORTS-WEIGHTLIFT**

నార్వేలోని ఫోర్డ్‌లో జరిగిన 2025 ప్రపంచ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో 48 కిలోల విభాగంలో భారత వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను రజత పతకాన్ని గెలుచుకు న్నారు. ఈ పోటీలో ఆమె మొత్తం 199 కిలోల బరువును ఎత్తి ఈ ఘనత సాధించారు . ఉత్తర కొరియా వెయిట్‌లిఫ్టర్ రి సాంగ్-గమ్ 48 కిలోల విభాగంలో మూడు బంగారు పతకాలను గెలుచుకొని ఆధిపత్యం సాగుస్తున్నారు.

**NSD**

## EVE. CRICKET IND VS WI

వెస్టిండీస్‌తో అహ్మదాబాద్‌లో జరుగుతున్న రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ తొలి టెస్ట్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లకు 448 పరుగులు చేసి ఆధిక్యంలో ఉంది. ధ్రువ్ జురెల్ , రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ సెంచరీలు చేయడంతో భారత జట్టు వెస్టిండీస్‌పై 286 పరుగుల భారీ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ సాయంత్రం ఆట ముగిసే సమయానికి జడేజా 104, వాషింగ్టన్ సుందర్ 9 పరుగులతో క్రీజులో ఉన్నారు. జురెల్ 125, రాహుల్ 100 పరుగులు చేశాడు. భారత్ ఈరోజు తన తొలి ఇన్నింగ్స్ ను రెండు వికెట్లకు 121 పరుగులతో తిరిగి ప్రారంభించింది. అంతకుముందు , నిన్నటి తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 162 పరుగులకు ఆలౌట్ అయింది.

**NSD**

**MYANMAR-EARTHQUAKE**

ఈరోజు తెల్లవారుజామున 03:43 గంటలకు మయన్మార్‌లో 3.6 తీవ్రతతో భూకంపం సంభవించిందని జాతీయ భూ ప్రకంపనల అధ్యయన సంస్థ తెలిపింది. భూమిలో 60 కి.మీ దిగువన ఈ భూకంపం ప్రకంపన కేంద్రం ఉంది. అంతకుముందు, నిన్న కూడా దేశంలో 3.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూకంప కేంద్రం భూమి లోపల 10 కి.మీ లోతులో ఉంది.

**NSD**

**BS DP-I 03.10.2025**

## PM-YOUTH PROJECTS

Prime Minister Narendra Modi will unveil various youth-focused initiatives worth over 62 thousand crore tomorrow from New Delhi. In a historic initiative for youth skilling, the Prime Minister will launch PM-SETU for the upgradation of one thousand Government ITIs across the country.

Mr. Modi will also launch Bihar’s revamped Mukhyamantri Nishchay

Svyam Sahayata Bhatta Yojana, providing a monthly allowance of one thousand rupees to five lakh Graduates for two years. He will inaugurate Jan Nayak Karpoori Thakur Skill University in Bihar to boost Industry-Oriented courses and Vocational Education. He will also lay the foundation stone for new academic and research facilities in four universities of Bihar and dedicate the new campus of NIT Patna in Bihta. Mr Modi will inaugurate one thousand two hundred Vocational Skill Labs established in Navodaya Vidyalayas and Eklavya Model Residential Schools across 34 States and UTs. The Prime Minister will also Facilitate ITI Toppers at Kaushal Deekshant Samaroh.

**<><>AMAN/1358**

**RAJNATH**:

Defence Minister Rajnath Singh today said the country's defence exports will touch 50 thousand crore rupees by 2029 from the current 24 thousand crore rupees. He said Defence exports were mere 600 crore rupees a decade ago and exuded confidence that day is not far off when India becomes factory of the world for Defence products. The Raksha Mantri inaugurated three-day Jain International Trade Organisation -JITO Connect Exhibition in Hyderabad in the presence of Union Coal Mines Minister G Kishan Reddy. Speaking on the occasion, the Defence Minister said Defence sector is moving in the direction of becoming Atma Nirbhar Bharat with an aim to achieve self-reliance. He said the Make in India programme has made it possible to use indigenous parts in the Defence systems and 64 per cent of parts in Tejas Light Combat Aircraft are made in India. The Defence Minister praised the Jain community and said the Jains have excelled in every field through their hard work, sacrifice, dedication and commitment towards the country. Earlier, Minister Kishan Reddy appealed to Jain community to become partners in the efforts being taken by the government in making the country Vikasit Bharat by 2047.

**GAURAV** **EP-1**

**03.10.2025**

**MANDAVIYA-INDIAN DIASPORA**

Union Labour and Employment Minister Dr Mansukh Mandaviya today interacted with members of the Indian workers' diaspora in Malaysia. Ministry of Labour and Employment said that the minister underlined the contribution of the members in strengthening India's development journey and highlighted the pivotal role of the Indian community abroad in realising the vision of Viksit Bharat@2047. Applauding the community, Dr Mandaviya highlighted that members of Indian diaspora have preserved its cultural roots while excelling across diverse fields, significantly contributing to Malaysia's progress and enhancing India-Malaysia ties. He further added that the government is

committed to ensuring the welfare of members of Indian diaspora.

**<><>RISHU/DIPENDRA/1703 HRS**

**GAURAV EP-I**

**03.10.2025**

**SPECIAL CAMPAIGN- REDDY**

Union Coal and Mines Minister G. Kishan Reddy launched a Pan-India E-waste recycling drive under the Special Campaign 5.0. The campaign will run till 31st of this month. The Ministry of mines said that, the e-waste collection drive aims to systematically dispose of unserviceable computers, laptops, printers, LED displays, mobile phones, and other obsolete electronic equipment that has accumulated over time. It added that this initiative will support the objectives of the National Critical Minerals Mission by reducing import dependency and strengthening India's clean energy transition.

**SHIVANG/PRIYA/1634 HRS**

**GAURAV EP-I**

**03.10.2025**

**MEA-BRIEFING (EARLY)**

India today said that Pakistan must be held accountable for its horrific human rights violations in Pakistan-occupied Jammu and Kashmir. Responding to a query during a media briefing in New Delhi, External Affairs Ministry spokesperson Randhir Jaiswal highlighted the reports of protests in several areas of Pakistan-occupied Jammu and Kashmir, including brutalities by Pakistani forces on innocent civilians. He said that New Delhi believes this is a natural consequence of Pakistan's oppressive approach and its systemic plundering of resources from these territories, which remain under its forcible and illegal occupation.

**BYTE-JAISWAL**

Mr. Jaiswal also categorically rejected claims made by Bangladesh Home Adviser Jahangir Alam Chowdhury that the recent unrest was fuelled by external influences, including India. He termed these as false

and baseless allegations. Mr. Jaiswal said that the interim government, which is unable to maintain law and order in Bangladesh, has routinely sought to shift blame elsewhere.

**BYTE-JAISWAL**

**<><>SUPARNA/PH/PALLAVI/1638 HRS**

**GAURAV::HC EP-I**
**03.10.2025**
**GUJ-ASHWINI VIASHNAW**

Railway Minister Ashwini Vaishnaw and Japan's Minister of Land, Infrastructure, Transport and Tourism, H.E. Hiromasa Nakano, visited the Surat High-Speed Rail (HSR) construction site today. The two Ministers reviewed significant aspects of the Mumbai-Ahmedabad High-Speed Rail (MAHSR) project during their visit, including the advanced track slab laying car and the track slab adjustment facility, both critical components of the high-speed infrastructure. Expressing satisfaction with the progress, both leaders lauded the high quality standards maintained at the site and praised the rapid pace of construction. The joint visit highlights the deepening partnership between India and Japan in realizing India's first bullet train corridor.

<><>**APARNA KHUNT/ AHMEDABAD/ MAIL/ 1547 hrs**

**IAF- SINDOOR:**
Chief of Air Staff, Air Chief Marshal Amarpreet Singh, has said Operation Sindoor will be remembered as a conflict that achieved its objectives with speed and precision and the operation brought Pakistan to its knees. Addressing the annual presser on 93rd Air Force Day Anniversary Celebrations in New Delhi today, he said, India struck multiple targets in Pakistan and also destroyed four to five Pakistani fighter jets during the operation. He said a clear directive, a clear mandate was given to Indian Armed Forces. He said, during Operation Sindoor, the Indian Air Force was a prime stakeholder, taking down two major targets out of nine. **(BYTE: CHIEF)** The Air Force Chief emphasised the need to be future-ready for war. **(BYTE : AIR FORCE CHIEF)**

**GAURAV::HC EP-II**
**03.10.2025**
**SPORTS-WEIGHTLIFT**

Indian weightlifter Mirabai Chanu, clinched a silver medal in the 48kg division at the World Weightlifting Championships 2025 in Forde Norway. She achieved a total lift of 199kg in the competition. North Korean weightlifter Ri Song-gum dominated the event by winning three gold medals in the 48kg division. Ri set new world records with a 91kg snatch, a 122kg clean and jerk, and a total lift of 213 kg. Thailand's Thanyathon Sukcharoen took the bronze medal with a total lift of 198kg.

**BISHAL/NET/1601 hrs**

**GAURAV::HC EP-II**
**03.10.2025**
**EVE. CRICKET IND VS WI**

In Cricket, India are in commanding position as they scored 448 Runs for five Wicket in their first innings at stumps on the second day of the opening Test of the two-match series against West Indies in Ahmedabad. Centuries from Dhruv Jurel, Ravindra Jadeja, and KL Rahul helped the Indian team take a massive 286-run lead over the West Indies. Jadeja on 104 and Washington Sundra on 9 were at the crease when stumps were drawn this evening. Jurel scored 125 while Rahul scored 100. The hosts today resumed their first innings with yesterday's score of 121 for two wickets. Earlier, West Indies were bowled out for 162 in their first innings yesterday.<><>

**PARAS/NET/1759 HRS**
**GAURAV::HC EP-II**
**03.10.2025**
**MYANMAR-EARTHQUAKE**

An earthquake of magnitude 3.6 struck Myanmar today at 03:43 am IST, as per the National Center for Seismology. The earthquake occurred 60 km below the Earth's crust. Earlier, an earthquake of magnitude 3.1 jolted Myanmar yesterday as per the National Centre for Seismology. The epicentre of the earthquake was at a depth of 10 km within the Earth's crust.

**BISHAL/NET/1741 hrs**